"తాష్కెంట్ సమావేశంలో సోవియట్ ప్రధానిపాల్గొంటాడు. భారతదేశంపాకిస్తాన్‌తో ఒప్పందం చేసుకోవాలని వుందా లేదా అనే దాన్ని చర్చించడమే ఆ సమావేశం వుంది. చర్చలవలనయితే ఫలితాలుంటే వెనెంబరు 20 న జేసిన ఆమోదించిన తీర్మానం వుండనే వుంది. ప్రస్తుత యుద్ధ విరమణను సుస్థిర శాంతిగా మార్చాలనే మా కోరిక. ప్రస్తుత ఉద్రిక్తతకు కాశ్మీర్ సమస్య ప్రధాన కారణం. ఇది పరిష్కారంకావడం ఏ పక్షానికీ ఓటమి కాదు."

భారత ఉపఖండంలో ఉద్రిక్తతను తగ్గించడానికి దొరవలసికోగల పాత్ర అమెరికావున్నదని అయూబ్ అన్నాడు.

పాకిస్తాన్ భౌగోళిక సమగ్రత విషయమై జాన్సన్ ఆందోళనచేస్తున్నాడు.

పాక్ కమ్యూనిస్టు చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబరు 19

డిసెంబరు 16 న జమ్మూ-కాశ్మీరు రాష్ట్రంలోని నౌషేరాలంగంలో యుద్ధ విరమణ రేఖకు తూర్పుగా భారతదేశం వైపునున్న ఢాంపుర్‌లో దొరబడిన 15 మంది పాకిస్తానీ దొరబాటుదార్లు 10 మంది, భారత సైనికులు జరిపిన కాల్పుల్లో చనిపోవడంగాని, గాయపడి వుండడంగాని జరిగివుండుటం లేదని విశ్వసించబడుతోంది.

జమ్మూ కాశ్మీరులోని కెరాన్, తిత్వాల్, మెంధార్, గలాబీ, అఖ్నూర్ రంగాల్లో డిసెంబరు 17, 18 తేదీలలో పాక్ సైనికులు కాల్పులు జరిపినట్లు వార్తలు అందాయి.

డిసెంబరు 17 న పాకిస్తాన్ జమ్మూ సంబాసం అఖ్నూర్‌పై ఎగిరింది.

రాజస్థాన్ రంగంలో

రాజస్థాన్ రంగంలోని బెల్నార్, మిహూల్లార్ ప్రాంతాలో భారత స్థావరాలపైన పాకిస్తానీ గస్తీ పోలీసులు కాల్పులు జరిపారు.

లాహోర్ రంగంలో

లాహోర్ రంగంలో ధానిన్ దోగ్రాయి, బర్కీ, హుస్సైనివాలా ప్రాంతాల్లోని భారత స్థావరాలపై డిసెంబరు 17, 18 తేదీలలో పాక్ సైనికులు తుపాకులతో, మధ్యరకం మరఫిరంగులతో కాల్పులు జరిపారు. బర్కీ, బర్కీ, హుసైన్, భరవాలా, ఫాజిల్కా ప్రాంతాల్లో డిసెంబరు 16, 17 తేదీలలో తమ రక్షణను అభివృద్ధి పరచుకొన్నారు.

కాల్పుల విరమణ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయబడింది.

సూడాన్ కమ్యూనిస్టు పార్టీ నిషేధంపై సుప్రీంకోర్టు విచారణ

ఖార్టూమ్, డిసెంబరు 19

సూడాన్ కమ్యూనిస్టుపార్టీని నిషేధిస్తూ సూడాన్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు రాజ్యాంగానికి విరుద్ధమని సుప్రీంకోర్టులో సూడాన్ కమ్యూనిస్టుపార్టీ పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై సుప్రీంకోర్టు నేడు (డిసెంబరు 19 న) విచారణ జరపుతుంది. ఆ విచారణ యింత వరకు సూడాన్ పార్లమెంటు వాయిదా పడింది.

సూడాన్ కమ్యూనిస్టుపార్టీపై నిషేధం విధించాలనే లక్ష్యంతోను, జాతీయత నుండి కమ్యూనిస్టు సభ్యులను తొలగించడానికి సూడాన్ రాజ్యాంగ చట్టానికి సూడాన్ రాజ్యాంగ సవరణేసిన రెండు సవరణలు ఎంత వరకు న్యాయబద్ధ సమ్మతమో నిర్ణయించవలసిందిగా సూడాన్ సుప్రీంకోర్టును పిటిషన్ దాఖలు చేయబడింది.

ఆఫ్రికా రాష్ట్రాల ఐక్యతా సంస్థ సమావేశమవాలి

సూడాన్ ప్రధాని విజ్ఞప్తి

కార్టూమ్, డిసెంబరు 19

రొడేషియా సమస్యపై ఆఫ్రికా దేశాలు బ్రిటన్‌తో తెగతెంపులు చేసుకోవాలని ఆఫ్రికా రాష్ట్రాల ఐక్యతాసంస్థ విజ్ఞప్తిని అమలుజరపడానికి ఆ సంస్థ సభ్యుల వెంటనే సమావేశమవాలని గతరాత్రి సూడాన్ కోరింది.

ఆఫ్రికా రాష్ట్రాల ఐక్యతా సంస్థలోని కొందరు సభ్యులు బ్రిటన్‌తో తమ దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవడానికి వెనుకాడుతున్నందున, సూడాన్ ప్రధాన మంత్రి మొహమ్మద్ అహ్మద్ సుబాన్‌పై సమావేశం జరపాలని కోరినట్లు చెప్పాడు. బ్రిటన్‌లోని కాన్సులేట్‌ను, వాణిజ్య, ఆర్థిక సంబంధాలను యథాతథంగా కొనసాగించడానికి సభ్యులని పెరిస్‌లో జరిగిన వార్తా గోష్ఠిలో అయన చెప్పాడు.

కుటుంబ నియంత్రణ ప్రాధాన్యం

శ్రీమతి సయ్యర్ ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 19

కుటుంబంలో ఇద్దరు ముగ్గురకు మించి పిల్లలుండరాదనీ, పుట్టే ఆ పిల్లలు సభ్యులు వెనుకబడివున్నారనేందుకు నిదర్శనమని కేంద్ర ఆరోగ్యమంత్రి డా. సుశీలానయ్యర్ అన్నారు.

కుటుంబ నియంత్రణ వారోత్సవ సందర్భంలో ఆదివారం రేడియోలో ప్రసంగిస్తూ మన దేశంలో జనాభా గంటకు 1100 మంది ప్రకారం పెరుగుతున్నదన్నారు.

ఆహారోత్పత్తి ఇందుకు అనుగుణంగా పెరగడం లేదన్నారు.

సేల్స్‌మన్ లేకుండా వార్తాపత్రికల అమ్మకం

మదురై, డిసెంబరు 19

మదురై రైల్వే స్టేషను ప్లాటుఫారంపైన నేటి సాయంత్రం సేల్స్‌మన్ లేకుండా ఒక వార్తా పత్రికల దుకాణం తెరువబడింది. దానికి 'నిజాయితీ క్లినిక్' అని నామకరణం చేశారు.

మదురై రోటరీ క్లబ్బువారు దీనిని ప్రారంభం చేశారు.

లోక్‌సభ సభ్యుడు శ్రీనివాసమల్లయ్య మృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 19

లోక్‌సభ సభ్యులు శ్రీ యు. శ్రీనివాస మల్లయ్య యీ ఉదయం హృద్రోగంతో మరణించారు. ఈయనవయస్సు 62 సంవత్సరాలు.

మహాసర్దార్ మంత్రివర్గ సమావేశం వచ్చే జనవరిలోమూడురోజులపాటు బెంగుళూరులో జరుగుతుంది.

విజయవాడలో అధిక ధరల నిరోధక సదస్సు

జనవరి 2 న ఏర్పాటు చేయాలని వివిధ పార్టీల కార్మిక సంఘాల ప్రతినిధుల నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 19

ఆహార పదార్థాల అధిక ధరలను అరికట్టేందుకు తగువర్యలను గైకొనవలసిందిగా ప్రభుత్వంపై పత్తిడి తీసికొనివచ్చేందుకు బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని, అందుకు ప్రాథమిక చర్యగా జనవరి 2 న విజయవాడలో అధికధరలనిరోధక సదస్సును జరపాలని నేడిక్కడ సమావేశమైన స్థానిక రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల ప్రతినిధులు నిర్ణయించుకున్నారు.

వట్టిగలూరి వివిధ రాజకీయపార్టీల, కార్మిక సంఘాల ప్రతినిధులు నేటి సాయంత్రం 6 గంటలకు హనుమంతరాయ గ్రంథాలయంలో సమావేశమయ్యారు.

సమావేశాన్ని ఏర్పాటుచేసిన పట్టణ కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు సమావేశ ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రసంగించాడు.

సమావేశానికి పట్టణ మార్క్సిస్టు-కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ డి. వెంకయ్య అధ్యక్షత వహించాడు.

సమావేశంలో యస్. యస్. పి. నాయకులు శ్రీ డొన్నలగడ్డ రామలింగయ్య, ప్రజాపార్టీ నాయకులు శ్రీ శతవతిగాడ్డు కమ్యూనిస్టు నాయకులు శ్రీ కాదారి రాజగోపాలరావు, మార్క్సిస్టు-కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాదెపాటి ఉదయ భాస్కరరావు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ దంపాని వెంకటరత్నం, ఇంకా కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చర్చల అనంతరం చేరాలవసర వస్తువుల ధరలు మిన్నుముట్టుతున్నదృష్ట్యా, ఈ సమస్యపై అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, మధ్య ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ కాదారి రాజగోపాలరావు, మార్క్సిస్టు-కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాదెపాటి ఉదయ భాస్కరరావు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ దంపాని వెంకటరత్నం, ఇంకా కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికధరల నిరోధక సదస్సును ఏర్పాటు చేయాలని, ఆ సమావేశంలో అధికధరల సమస్యా పరిష్కారానికి పాటించే ఆందోళనోద్యమ నిర్వహణకు ఒక శాశ్వత కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ శాశ్వత కమిటీ నిర్దిష్టమైన ఆందోళన కార్యక్రమాన్ని రూపొందిస్తుందని చెల్లించారు.

ఆహార సదస్సును శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రధాన నాయకులు శ్రీ విల్లపురి వెంకటేశ్వర్లు, కానమనేడ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ టి.కె.ఆర్. కర్మ వర్తపులు అధ్యక్షులుగా నిర్వహించవలసిన నిర్ణయించడమైనది.

స్థానికంగా ప్రారంభించబడిన ఈ ఆందోళనోద్యమం రాష్ట్ర వ్యాపిత ఆందోళనోద్యమానికి ప్రారంభం కాగలదనే ఆశాభావాన్ని సమావేశంలో పాల్గొన్నవారు వ్యక్తం చేశారు.

జనవరి 2 సదస్సు ఏర్పాట్లు చూచేందుకు గాను పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు, కన్వీనరుగా కొనసాగుతూ ఒక కన్వీనింగ్ కమిటీ ఎన్నుకోబడింది.

ఈ కమిటీకి శ్రీ డి. వెంకయ్య, శ్రీ పి. శతవతి, శ్రీ యు. సూర్యనారాయణ, శ్రీ డొన్నలగడ్డ రామలింగయ్యగార్లు ఉన్నారు.

కర్నూల్ మున్సిపల్ అధికారికి మూడేళ్లు జైలు

కర్నూలు, డిసెంబరు 18

కర్నూలు మునిసిపాలిటీ మాజీ ప్లానింగ్ అధికారి నజీర్ అహమ్మద్ షరీఫ్‌కి మూడు సంవత్సరాల కఠినశిక్ష, 800 రూపాయల జరిమానా చెల్లించవలసిందిగా మరో మూడు మాసాల శిక్ష విధించబడింది. కర్నూలులోని అవినీతి నిర్మూలనశాఖ స్పెషల్ జడ్జి శ్రీ డి. యస్. నరసింహరాజు పై శిక్ష విధించారు.

1961 ఆగస్టు 3, సెప్టెంబరు 6 తేదీలమధ్య ముద్రాలు లంచాలు తీసుకొన్నట్లు రేపు పెట్టబడింది.

ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతి నిర్మూలించడానికి మునుముందు కఠినమైన శిక్ష విధించాలని విన్నవించుకొంటూ, జడ్జి తెలియజేశారు.

ఇరవయిదుండు నజీర్‌కు ఆదేశోద్ధ శిక్ష విధించింది. అతనికైన రేపు పెట్టడానికి సరిపోయిన వద్దకలో ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన ఉద్యోగులందరిని శిక్షపడకుండా చేసింది. రెండవవారు అవినీతి నిర్మూలనశాఖ అధికారి పెట్టిన కేసులవసరమైన వద్దకులన్నిటిని సమకూర్చి, అదే కోర్టులో తమ వివరాలను పెట్టింది.

ఇరువురి వివరాలను పెట్టిన తరువాత నజీర్ అహమ్మద్ షరీఫ్ మీద ఆరోపణలు రుజువయినట్లు తీర్పు చెప్పింది.

గుంటూరులో పాథాలజిస్టులసభ

సభాధ్యక్షులు మేజర్ జనరల్ యన్. నారాయణ్ ఆయన పక్కనున్నవారు : (ఎడమనుండి కుడికి) డా. పి. నరసింహారావు. మేజర్ కె. యన్. రావు, డా. ఎ. టి. యం. అబ్దుల్‌ఖాదర్, శ్రీ గోవిందరెడ్డి

ద. ఆఫ్రికా స్వాతంత్ర్య యోధులకు అభినందన

ఆఫ్రో ఆసియాసభ తీర్మానం

కాన్పూర్, డిసెంబరు 19

అసహ్యకరమైన జాతివివక్షణా విధానానికి వ్యతిరేకంగా అనేక కష్టనష్టాలకు లోనై పోరాడుతున్న దక్షిణాఫ్రికాస్వాతంత్ర్య పోరాటవీరులకు ఆఫ్రో-ఆసియా సౌహార్ద జాతీయ మహాసభ తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆ పోరాటవీరులకు తెలియజేస్తూ నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

తూర్పు జర్మనీని గుర్తించాలి

పాశ్చాత్యదేశాలు త్వరగా భారత ప్రభుత్వం జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌ను దౌత్యపరంగా గుర్తించాలని మరొక తీర్మానంలో కోరింది.

హిందూ మహాసముద్రంలో సైనిక స్థావరాన్ని నెలకొల్పినందుకు విరసన తెలియజేస్తూ, భారత ప్రజలను సమీకరించడానికి, హిందూ మహాసముద్రప్రాంతానికి సంబంధించిన యితర దేశాలలోని సంస్థలను ఉద్యమాలను సమన్వయం చేసి పోరాటం నడపాలనీ తీర్మానించింది.

హిందూ మహాసముద్రంలో సైనిక స్థావరాన్ని నెలకొల్పినందుకు వ్యతిరేకత తెలియజేస్తూ భారత ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటనచేసినందుకు మహాసభ హర్షం వెలిబుచ్చింది.

ఏడెన్, దక్షిణ అరేబియా ప్రజలు జాతీయ స్వాతంత్ర్యం కొరకు సలుపుతున్న పోరాటాన్ని మహాసభ హృదయపూర్వకంగా అభినందిస్తూ తీర్మానం చేసింది.

లాటిన్ అమెరికాలోని కాంగోడామినికోలా నాయకులు కలగజేసుకోడాన్ని ఖండిస్తూ, విదేశాలకు సంబంధించిన అన్ని శక్తులను అక్కడినుండి ఉపసంహరించుకోవాలనీ, ఆ దేశంలో స్వేచ్ఛా పూర్వకమైన ఎన్నికలను జరిపి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని తీర్మానించింది.

క్యూబాను వ్యతిరేకంగా అమెరికా జరిపే అన్ని రెచ్చగొట్టే చర్యలకు స్వస్తిచెప్పాలనీ, దట్టమైన ఆర్థిక ఆంక్షలను రద్దుచేయాలనీ ఆ దేశంలో రాజకీయ సంబంధాలు మామూలు పరిస్థితికి గొనితీసుకొనాలనీ మరొక తీర్మానం ఆమోదించింది.

హవానా సభ

(1 వ పేజీ తరువాయి)

సభ్యులు, శ్రీ వి. కె. కృష్ణమేనన్ ప్రసంగిస్తూ సిద్ధాంత విదేశాలవల్ల చైనా దాడి చేసిందని అనుకోవటం లేదని అన్నారు. భారత దేశం సామ్రాజ్యవాద దేశమని వారు నిందించవచ్చు. అయితే సామ్రాజ్యవాద అనుకూల దేశం గాదని అందరూ అనుకుంటున్న సోవియట్ యూనియన్‌తో శాంతిగా మన గలగడం లేదేమని అడిగ ప్రశ్నించారు.

చైనా కేంద్ర ప్రభుత్వం కాస్త జంకీనంగా వున్నాగాని ప్రశాంతంగా, శాంతియుతంగా వున్నదనీ అలా గాక. కేంద్ర ప్రభుత్వం కాస్త గట్టి పదేవరకూ, విస్తృత విధానాన్ని అవలంబిస్తున్నదని అయన అన్నారు.

సైనికంగా సన్నద్ధంగావల్సిన అవసరాన్ని తాను గుర్తిస్తానని, అయితే పూర్తిగా సైనిక నేతృత్వంకావడానికి తను వ్యతిరేకినని అయన అన్నారు.

వియత్నాం విషయాన్ని ప్రస్తావిస్తూ ఉత్తర వియత్నాంకు చైనా ఏమాత్రం సాయం చేసిందో తెలియడం లేదని శ్రీ మీనన్ అన్నారు.

అణుబాంబులు తయారీ చేయాలన్న ఆందోళనను ఖండిస్తూ శ్రీ మీనన్ అణుబాంబులుంటే యుద్ధ పరికరం గాదనీ మానవాళిని మొత్తం సర్వత్రా నాశనం చేసే పరికరం అని అయన అన్నారు.

భారత దేశంలో అణుబాంబు విస్ఫోటనాల వారి ఆక్రందన ప్రసంగంలో భారత ప్రతిష్టను కొంతవరకు తగ్గించిందని అయన అన్నారు.

అణుబాంబు తయారీకి వ్యతిరేకంగా ప్రసంగాన్నాయు సేరించి, అణుబాంబులు ఉత్పత్తికి నిరోధించాలని అయన అన్నారు.

అయన యింకా యిలా అన్నారు.

అణుయుద్ధం అంటూ జరిగితే అది అన్ని అగ్రరాజ్యాలను ముంచివేసిన ప్రళయ యుద్ధమే కాగలదు.

శ్రీ సలీమ్ అహమ్మద్ ప్రసంగం

రొడేషియా సమస్యపై భారతదేశం అనవసరమైతే కామన్వెల్త్ నుండి వైదొలగాలని భారతదేశంలోని టాంజానియా హైకమిషనర్ శ్రీ సలీమ్ అహమ్మద్‌సలీమ్ ప్రసంగిస్తూ అన్నారు.

ఆఫ్రికా రాష్ట్రాల సమైక్యతా సంస్థ తీర్మానం మీద ఆధారపడివుందని అయన అన్నారు.

క్యూబా ప్రతినిధి ప్రసంగం

సామ్రాజ్యవాదులు బహిరంగా కలసివున్నారనీ, వారి దమనకాండను మొదలిరించడానికి అభివృద్ధికర శక్తులు, విప్లవకారశక్తులు యేకత కావాలని భారత దేశంలోని క్యూబా దౌత్య వ్యవహారాల ప్రతినిధి మార్టిన్ మోరా అన్నాడు.

హవానా సభనుగురించి ప్రస్తావిస్తూ ఆదునా యీ మహాసభలో 75 ఆఫ్రో-ఆసియా దేశాలు 19 దక్షిణ అమెరికా దేశాలు పాల్గొంటున్నాయని అయన అన్నాడు.

వియత్నాం, రొడేషియా, డామినికన్ రిపబ్లిక్, క్యూబా, కాంగో, ఎడెన్, అంగోలా మొదలైన దేశాలప్రజల పోరాట దర్శనాలను ద్విగుణీకృతం చేయడానికి యీ మహాసభ నిర్దిష్టమైన పథకాలను తయారు చేస్తుంది.

జర్మన్ రిపబ్లిక్ ప్రతినిధి ప్రసంగం

భారతదేశాన్ని సామ్రాజ్యమయంగా చేయడానికి తాము అన్నివిధాల సహాయాలను అందిస్తామని జర్మన్ రిపబ్లిక్ ప్రతినిధి మే అన్నాడు.

రామన్నెల్లు ఆటుపోట్లను తట్టుకోగలదట

బ్రిటిష్ ప్రధాని ఆశాభావం

అటావా, డిసెంబరు 21

రొడేషియా సమస్యపై కామన్వెల్త్‌లో ఏర్పడ్డ పరిస్థితిని తట్టుకొని, కామన్వెల్త్ నిలబడగలదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తోనూ, కెనడా ప్రధాని పెర్సన్‌తోను చర్చలు జరుపుకొని విల్సన్ స్వదేశానికి గత రాత్రి బయలుదేరాడు.

స్వదేశానికి బయలుదేరేముందు ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జాతి విద్వేష ప్రమాదం హెచ్చుగా వున్నపటికి కామన్వెల్త్ తట్టుకొని నిలబడగలదని విల్సన్ అన్నాడు. రొడేషియా సమస్యా పరిష్కారం త్వరలో సాధించబడకపోతే జాతి విద్వేష ప్రమాదం వుంది. అయితేగాని శోక్యం వలన ఏర్పడే ప్రమాదాలనుండి తప్పించుకోవటం సాధ్యంకాదని అయన అన్నాడు.

రొడేషియాలోని ఇయాన్‌స్మిత్ ప్రభుత్వంపై ప్రపంచ దేశాలు అమలు జరుపుతున్న ఆంక్షలు అతిత్వరలో మంచి ఫలితాలను రాబట్టగలవనే ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశాడు. అవి రాకపోతే ఎంత త్వరితంగా అమలులోకివస్తే అంత త్వరగా అక్కడ ప్రశాంత పరిస్థితులు నెలకొనగలవని అయన అన్నాడు.

800 ఎకరాల మెరకదూమిని తరిదూమిగా మార్చగల తాడేపల్లి సంపంగి స్కీమును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

డిసెంబర్ నెలన మహిళా న్యాయవాదుల మహాసభ

ఎర్నాకులంలో

న్యూఢిల్లీ, డిసెంబరు 19

ఎర్నాకులంలో తేదీ నెల 21 వ తేదీనుండి మూడు రోజులపాటు జరుగబోయే భారత మహిళా న్యాయవాదుల సమాఖ్య మహాసభకో దేశంలో నలుమూలలనుండి మహిళా న్యాయవాదులు ప్రతినిధులు పాల్గొంటారు.



సిందోల్ పొడర్లు, సిందోల్ బిళ్ళలు
సిందోల్ పెయిన్‌బామ్.
నొప్పులు • దుమ్ములు • జ్వరములు,
జలుబులు మొదలైన వాటినుండి
గ్యారంటీగా వెంటనే విముక్తి చేయును.
ASEPTICUS COMPANY,
PG. O. 560, Bomby-1.

పాక్ చొరబాటుదారులు ఉపసంహరింప బడాలని శ్రీ స్వరణ్ సింగ్

న్యూఢిల్లీ, డిసెంబరు 18

భారత సార్వభౌమ జిల్లాలను ఉపసంహరించుకొనడానికి మొండి కాశ్మీరు, జమ్మూలలోనికి వచ్చిన చొరబాటు దారులను పాకిస్తాన్ పూర్తిగా తొలగించి వేయాలని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణసింగ్ నేడిక్కడ అన్నారు.

ఈ మూలసూత్రాన్ని గమనించకుండా వుంటూ మేము మా బలాలను ఉపసంహరించుకోలేమని, అయన పత్రికావారితో ప్రసంగిస్తూ అన్నారు.

రు. 2 కోట్ల విత్తనాల సేకరణకై ప్రయత్నం

రాష్ట్ర రెవెన్యూమంత్రి వెల్లడి

రాజమండ్రి, డిసెంబరు 19

రాష్ట్రంలోని కరువు పరిస్థితుల దృష్ట్యా కేంద్రంనుండి 2 కోట్ల రూపాయల విత్తనాలు, రిజర్వు బ్యాంకునుండి ఆరుకోట్ల రూపాయలు రుణం సంపాదించడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తూ వుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు రాజానగరం గ్రామంలో ప్రసంగిస్తూ అన్నారు.

పార్లమెంటరి పార్టీ విప్పుల మహాసభ

న్యూఢిల్లీ, డిసెంబరు 19

జనవరి 4 నుండి మూడు రోజులపాటు బెంగుళూరులో జరుగనున్న పదవ అఖిల భారత విప్పుల సభలో పార్లమెంటు సభ్యులు, శాసనసభల సభ్యుల ప్రతినిధులు పాల్గొనవలసి వస్తే విప్పుల వ్యవస్థ మీద విస్తృత చర్చ జరుగుతుందని భావిస్తున్నారు.

పార్లమెంటు, శాసనసభల సభ్యులకు, ప్రభుత్వానికి మధ్య, ప్రతిపక్షాలకు, ప్రభుత్వానికి మధ్య ఉండవలసిన సంబంధాలపై సత్సంబంధాలను నెలకొల్పే సమస్యపైన కూడా ఆ సభ దృష్టి జరుపుతుంది.

ప్రభుత్వ ప్రధాన విప్పులు, తదితర విప్పులతోనూ, రాష్ట్రాలలోని, కేంద్రంలోని పెద్ద పక్షపార్టీల ప్రధాన విప్పులుకూడా యీ సభలో పాల్గొనవచ్చును.

1962 లో బొంబాయిలో అఖిలభారత విప్పుల సభ్యుల సభ జరిగింది.

జనరల్ తిమ్మయ్య ఘాతుకాయం

బెంగుళూరు, డిసెంబరు 20

ప్రెస్‌లో బ్రాన ప్రైన్యాధ్యక్ష పదవిని నిర్వహిస్తూ శనివారంనాడు నికోసియాలో సుంటెమ్బ్యులో మరణించిన జనరల్ కె. ఎస్. తిమ్మయ్య భౌతిక కాయాన్ని నేడు ఉదయం 7-30 గంటలకు విమానంలో బొంబాయి తీసుకు వచ్చారు. అక్కడినుండి మరికొంత గంటల అనంతరం బెంగుళూరుకు తీసుకువెళ్ళారు.

డి. ఆఫ్రికా స్వతంత్ర యోధులకు అభినందన

ఆఫ్రో ఆసియాసభ తీర్మానం

కాన్పూర్, డిసెంబరు 19

అసహ్యకరమైన జాతివివక్షణా విధానానికి వ్యతిరేకంగా అనేక కష్టనష్టాలకు లోనై పోరాడుతున్న దక్షిణాఫ్రికాస్వాతంత్ర్య పోరాటవీరులకు ఆఫ్రో-ఆసియా సౌహార్ద జాతీయ మహాసభ తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆ పోరాటవీరులకు తెలియజేస్తూ నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

తూర్పు జర్మనీని గుర్తించాలి

పాశ్చాత్యదేశాలు త్వరగా భారత ప్రభుత్వం జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌ను దౌత్యపరంగా గుర్తించాలని మరొక తీర్మానంలో కోరింది.

హిందూ మహాసముద్రంలో సైనిక స్థావరాన్ని నెలకొల్పినందుకు విరసన తెలియజేస్తూ, భారత ప్రజలను సమీకరించడానికి, హిందూ మహాసముద్రప్రాంతానికి సంబంధించిన యితర దేశాలలోని సంస్థలను ఉద్యమాలను సమన్వయం చేసి పోరాటం నడపాలనీ తీర్మానించింది.

హిందూ మహాసముద్రంలో సైనిక స్థావరాన్ని నెలకొల్పినందుకు వ్యతిరేకత తెలియజేస్తూ భారత ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటనచేసినందుకు మహాసభ హర్షం వెలిబుచ్చింది.

ఏడెన్, దక్షిణ అరేబియా ప్రజలు జాతీయ స్వాతంత్ర్యం కొరకు సలుపుతున్న పోరాటాన్ని మహాసభ హృదయపూర్వకంగా అభినందిస్తూ తీర్మానం చేసింది.

లాటిన్ అమెరికాలోని కాంగోడామినికోలా నాయకులు కలగజేసుకోడాన్ని ఖండిస్తూ, విదేశాలకు సంబంధించిన అన్ని శక్తులను అక్కడినుండి ఉపసంహరించుకోవాలనీ, ఆ దేశంలో స్వేచ్ఛా పూర్వకమైన ఎన్నికలను జరిపి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని తీర్మానించింది.

క్యూబాను వ్యతిరేకంగా అమెరికా జరిపే అన్ని రెచ్చగొట్టే చర్యలకు స్వస్తిచెప్పాలనీ, దట్టమైన ఆర్థిక ఆంక్షలను రద్దుచేయాలనీ ఆ దేశంలో రాజకీయ సంబంధాలు మామూలు పరిస్థితికి గొనితీసుకొనాలనీ మరొక తీర్మానం ఆమోదించింది.

హవానా సభ

(1 వ పేజీ తరువాయి)

సభ్యులు, శ్రీ వి. కె. కృష్ణమేనన్ ప్రసంగిస్తూ సిద్ధాంత విదేశాలవల్ల చైనా దాడి చేసిందని అనుకోవటం లేదని అన్నారు. భారత దేశం సామ్రాజ్యవాద దేశమని వారు నిందించవచ్చు. అయితే సామ్రాజ్యవాద అనుకూల దేశం గాదని అందరూ అనుకుంటున్న సోవియట్ యూనియన్‌తో శాంతిగా మన గలగడం లేదేమని అడిగ ప్రశ్నించారు.

చైనా కేంద్ర ప్రభుత్వం కాస్త జంకీనంగా వున్నాగాని ప్రశాంతంగా, శాంతియుతంగా వున్నదనీ అలా గాక. కేంద్ర ప్రభుత్వం కాస్త గట్టి పదేవరకూ, విస్తృత విధానాన్ని అవలంబిస్తున్నదని అయన అన్నారు.

సైనికంగా సన్నద్ధంగావల్సిన అవసరాన్ని తాను గుర్తిస్తానని, అయితే పూర్తిగా సైనిక నేతృత్వంకావడానికి తను వ్యతిరేకినని అయన అన్నారు.

వియత్నాం విషయాన్ని ప్రస్తావిస్తూ ఉత్తర వియత్నాంకు చైనా ఏమాత్రం సాయం చేసిందో తెలియడం లేదని శ్రీ మీనన్ అన్నారు.

అణుబాంబులు తయారీ చేయాలన్న ఆందోళనను ఖండిస్తూ శ్రీ మీనన్ అణుబాంబులుంటే యుద్ధ పరికరం గాదనీ మానవాళిని మొత్తం సర్వత్రా నాశనం చేసే పరికరం అని అయన అన్నారు.

భారత దేశంలో అణుబాంబు విస్ఫోటనాల వారి ఆక్రందన ప్రసంగంలో భారత ప్రతిష్టను కొంతవరకు తగ్గించిందని అయన అన్నారు.

అణుబాంబు తయారీకి వ్యతిరేకంగా ప్రసంగాన్నాయు సేరించి, అణుబాంబులు ఉత్పత్తికి నిరోధించాలని అయన అన్నారు.

అయన యింకా యిలా అన్నారు.

అణుయుద్ధం అంటూ జరిగితే అది

ఇండొనీషియా

తిరుగుబాటుదారులకు మరణ శిక్ష
సోకర్నో కొత్త ఉత్తర్వు

జకార్తా, డిసెంబరు 19

ఇండొనీషియాలో ఇటీవలి అక్టోబరు తిరుగుబాటులో పాల్గొన్నవారికి అవసరమనుకొనే మరణదండన కూడా విధించవచ్చునని అధ్యక్షుడు సోకర్నో ఉత్తర్వులు జారీచేసినట్లు తెలియజేసి బిడింది.

ఉత్తర్వు సోకర్నో ఉన్నత పైనికాధికారుల సమావేశంలో నిన్న జారీచేసిన 3 అంటారా వార్తాసంస్థ ప్రకటించింది.

జాంబియాకు ఎగుమతయ్యే బొగ్గుపై కొత్త సుంకాలు
స్మిత్ ప్రభుత్వ చర్య

సాలిస్బరీ, డిసెంబరు 19

జాంబియాకు ఎగుమతిచేసే బొగ్గుపై రొడీషియా ప్రభుత్వం కొత్తసుంకాలను విధిస్తూ ప్రకటనచేసింది.

నూనె ఉత్పత్తులను జాంబియాకు ఎగుమతి చేయకుండా తాత్కాలికంగా విరిచివేస్తూ స్మిత్ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం వెలువడిన 24 గంటలలోగానే ఈ కొత్త నిర్ణయం కూడా ప్రకటించ బడింది.

బర్మా భారత్‌లమధ్య మరింత సాన్నిహిత్యం
శ్రీ శాస్త్రి ఆశాభావం

జంషెడ్‌పూర్, డిసెంబరు 19

తన బర్మా పర్యటనవల్ల భారత బర్మా దేశాలమధ్య మరింత సాన్నిహిత్యం పెంపొందగలదనే ఆశాభావాన్ని ప్రధాని శాస్త్రి నేడు వ్యక్తం చేశారు. శ్రీ శాస్త్రి రేపు కలకత్తా మీదుగా రంగూన్ బయలుదేరుతున్నారు.

విలేకరులతో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి ఇలా అన్నారు:

"బర్మాతో మనకు మంచి సంబంధాలున్నాయి. పొరుగు దేశాలతో స్నేహంగా ఉండాలని మనకోరిక. భారత దేశంలో విప్రత్యేక పరిస్థితుల్లో బర్మా వెళ్ళటం ఆనందకరమయింది."

సినిమా హాలు కూలి ముగ్గురి మరణం
22 మందికి తీవ్ర గాయాలు

కరాచి, డిసెంబరు 20

మ్యాట్నీ ఆట సమయంలో సినిమా హాలు కూలటంవల్ల లాహోరులో నిన్న మధ్యాహ్నం ముగ్గురు ప్రేక్షకులు అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన 22 మందిని హాస్పటల్‌లో చేర్చారు. వీరి పరిస్థితి విషమంగా వుంది.

బాల్కనీ కూలి క్రిందవున్న 133 మంది తలలమీద పడింది. ముగురు అక్కడే చనిపోయారు. ఇంకా పూర్తివివరాలు అందలేదు.

ఇంజనీరింగ్ వేజ్ బోర్డులో ప్రతిష్టంభన
తాత్కాలిక భృతి సమస్యలపై యజమానుల అడ్డంకులు

న్యూఢిల్లీ, డిసెంబరు 20

కార్మికులకు తాత్కాలిక భృతి చెల్లించే సమస్యపై ఇంజనీరింగ్ పరిశ్రమ వేజ్‌బోర్డులో ప్రతిష్టంభన యేర్పడినట్లు తెలియవస్తున్నది.

నెల 14, 15 తేదీలలో బోర్డు సమావేశం ఈ సమస్యను చర్చించింది. కాని యేకాభిప్రాయానికి రాలేక పోయింది.

కనిష్టస్థాయిలో వేతనాలు పొందే తరగతులకే తప్ప, అందరికీ తాత్కాలికభృతి యివ్వడానికి వీలేకపోతే బోర్డులోని యజమానుల ప్రతినిధులు అడ్డుచెప్పారు. పరిశ్రమ ప్రధాన కేంద్రాలన్నింటిలోనూ జీవన వ్యయసూచికలో ఒక సరిపడ కదుపుదల యివ్వక తప్పదు. కొత్తగా దీని అవసరమేమి లేదని వారు వాదించారట.

ఈ పరిశ్రమలో జాతీయ స్థాయిలో కనీస వేతనం నెలకు 75 రూపాయలు వుండాలని రాజీపడ్డారు. ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలుస్తున్నప్పటికీ, దీతాత్కాలికభృతి నెలకు, 500జీతం వచ్చుకునే పనివారి వరకు యివ్వ వచ్చునని అంగీకారం కుదిరింది. అయితే భృతి మొత్తం ఎంత వుండాలనే అంశంమీద మాత్రం యజమానుల ప్రతినిధులు రాజీకి సిద్ధపడకుండా ఆడ్డు తగిలినట్లు తెలుస్తున్నది.

బోర్డు వారి తెమిలేదందుకు యింకా చాలా వ్యవధి అవసరమయ్యేలావున్నందునతక్షణమే తాత్కాలిక భృతి ప్రకటించదలచాలని కార్మిక సంఘాలు డిమాండు చేసాయి. (ఐ. పి. ఎ)

కన్యాకుమారి తీర సముద్రాంతర భూగర్భంలో నూనె

మద్రాసు, డిసెంబరు 20

కాలెరూన్, కన్యాకుమారి మధ్యగల సముద్రాంతర భూగర్భంలో, అపారమైన నూనెనిల్వలున్నట్లు సోవియట్ నిపుణులు కనుగొన్నారని పెట్రోలియం రసాయనాలశాఖ కేంద్రమంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడిక్కడ పత్రికలవారితో అన్నారు.

ఇక్కడ సముద్రగర్భ పరిశోధనా నౌక సాయంతో సోవియట్ నిపుణులు పరిశీలన జరిపారని. కాంబేతీర ప్రాంతంలోకూడ ఈ ఒక పరిశోధన జరిపించవని అన్నారు.

ఖచ్చితంగా ఎంత మేరకు నూనె దొరకేదీ డ్రిల్లింగ్ ప్రారంభ మయితేగాని తెలియదని అన్నారు.

కావేరినది ప్రాంతంలో, తవ్వకంపని అభివృద్ధి చేయబడుతుందని, ఈ ప్రాంతంలో కరైకాల్‌వద్ద ఒకరిగ్గు పనిచేస్తున్నదని, మరికటి త్వరలో వస్తుందని అన్నారు.

రంగూన్‌కు ప్రధాని శాస్త్రి

రంగూన్, డిసెంబరు 20

భారత ప్రధాని శ్రీ శాస్త్రి నేడు కలకత్తానుండి రంగూన్ వస్తున్నారు. ఆయన బర్మా నాయకుడు జనరల్ నెవిన్‌తో సమావేశయిమీద చర్చలు జరుపుతారు.

శ్రీ శాస్త్రితో మొత్తం 20 మంది వస్తున్నారు. వారిలో విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌కూడా వున్నారు. శ్రీ శాస్త్రి జనరల్ నెవిన్‌తో మూడు సమావేశాలు జరుపుతారు.

భారత - పాక్ సంఘర్షణలు, చైనా - భారత సరిహద్దు సమస్యల గురించి వారుకలు చర్చిస్తారు.

వియత్నాం విషయంకూడా వారుచర్చిస్తారు.

రాజస్థాన్ ఇరిగేషన్ ఉపమంత్రి మృతి

వెల్లూరు, డిసెంబరు 19

వెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భవానీశంకర్ సంధ్యానాటి పాయంత్రం మరణించారు.

ఈ విషయం రాజస్థాన్ ముఖ్యమంత్రికి తెలియజేయబడింది.

ఆయూబ్ అమెరికా యాత్ర విఫలమా?
చేతులు మెలితిప్పి లొంగతీసే అమెరికా విధానానికి మచ్చుతునక

[ఐ. పి. ఏ. విలేకరి]

న్యూఢిల్లీ, డిసెంబరు 19

అయూబ్‌ఖాన్ వాషింగ్టన్ యాత్ర మూలాన తాష్కెంట్ సమావేశం పరిణామం గురించి ఆశ, ఎదురాశలూకూడా కలుగుతూంది.

బహుశా అయూబ్‌ఖాన్ చేసిన పుణ్యాసమూ, తాను తాష్కెంటు సమావేశానికి ఎందుకు ఒప్పుకొన్నదీ అమెరికన్ ప్రజలకు సంతాయిషీ ఇస్తున్నట్లు చేసిన పుణ్యాసాలూ ఈ విధమైన సందేహాల్ని కలిగిస్తున్నాయి.

అయూబ్‌ఖాన్ వాషింగ్టన్‌నుండి వట్టి చేతులతో తిరిగి వచ్చాడని, కాశ్మీర్ విషయంలో అమెరికా తన్ను బలపరచడంలేదు గనక తాష్కెంటులో కొంత సామరస్యంగానే వ్యవహరించవచ్చునని వత్తిడిలో వస్తున్న వార్తలూ, పూహాగానాలూ బలాన్ని కలిగిస్తున్నాయి.

అయితే న్యూఢిల్లీలోని విజ్ఞ వర్గాలు అదంత సులభంగా తీసుకోరాదంటున్నారు. అమెరికా ప్రభుత్వం వార్తలనందేయడంలో కొన్ని తమాషాలు చేస్తూంటుంది. వేర్వేరు పత్రికలవారికి వేర్వేరు కథలు చెప్తారు. వ్యాఖ్యానాలు చేస్తారు. ఇంతవరకు మూడు విధాలయిన సమాచారాలు అందేయి. దానిని సమన్వయము చేసి చూడగా అయూబ్‌ఖాన్ యాత్రా పరిణామం కొంతమేరకు ఇరుపక్షాలూ అర్థం చేసుకోవటం. కాశ్మీర్ విషయంలో భారతదేశానికి వ్యతిరేకంగా అయూబ్‌ఖానును బలపరచడానికి అమెరికా పొగుకోలేదని స్పష్టపరచడం జరిగిన్నా - మొదటిలాగ అయూబ్ పరిణామాలు ఏమిలే వనుకొనేటందుకు సిద్ధంగాలేదు.

అయూబ్ 'మాట' అమెరికాతో సామరస్యతెచ్చుకొనేటందుకు తేనే నేడు సర్వత్రా భావించబడుతూంది. అమెరికానుంచి వస్తు సామగ్రి సహాయాన్ని, నైతికసహాయాన్ని (భారతదేశం కోరి మర్మజాలో) పూర్తిగా సంపాదించడానికి అయూబ్ ఆలోచన. గతంలో పాకిస్తాన్‌లో తనకు గల పలుకుబడిని తిరిగి సంపాదించుకోవడం జాన్సన్ ఆలోచన. అయితే కొద్దిరోజుల తరవాత భారత ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకోవలసి వుండడం చేత జాన్సన్ పని కొంతమేర ఇరకాటంలో పడింది.

ఇండియా, పాకిస్తాన్‌లో దేనికి నెన్నికలగకుండా రెండుదేశాలమధ్య వ్యవహరించగలగడ ఎలా అయినా చిక్కులతో కూడిన పని. అమెరికా విధానానికి మూతన రూపాలు దిద్దడంకోసం జాన్సన్ చేసిన కృషి కొంత వరకు బాగానే నడిచినట్లు వార్తలువస్తున్నాయి. అమెరికా నుంచి అయూబ్ వట్టి చేతులతో తిరిగి వచ్చాడని, కాశ్మీర్ విషయంలో అమెరికా తన్ను బలపరచడంలేదు గనక తాష్కెంటులో కొంత సామరస్యంగానే వ్యవహరించవచ్చునని వత్తిడిలో వస్తున్న వార్తలూ, పూహాగానాలూ బలాన్ని కలిగిస్తున్నాయి.

అయితే న్యూఢిల్లీలోని విజ్ఞ వర్గాలు అదంత సులభంగా తీసుకోరాదంటున్నారు. అమెరికా ప్రభుత్వం వార్తలనందేయడంలో కొన్ని తమాషాలు చేస్తూంటుంది. వేర్వేరు పత్రికలవారికి వేర్వేరు కథలు చెప్తారు. వ్యాఖ్యానాలు చేస్తారు. ఇంతవరకు మూడు విధాలయిన సమాచారాలు అందేయి. దానిని సమన్వయము చేసి చూడగా అయూబ్‌ఖాన్ యాత్రా పరిణామం కొంతమేరకు ఇరుపక్షాలూ అర్థం చేసుకోవటం. కాశ్మీర్ విషయంలో భారతదేశానికి వ్యతిరేకంగా అయూబ్‌ఖానును బలపరచడానికి అమెరికా పొగుకోలేదని స్పష్టపరచడం జరిగిన్నా - మొదటిలాగ అయూబ్ పరిణామాలు ఏమిలే వనుకొనేటందుకు సిద్ధంగాలేదు.

అయూబ్ 'మాట' అమెరికాతో సామరస్యతెచ్చుకొనేటందుకు తేనే నేడు సర్వత్రా భావించబడుతూంది. అమెరికానుంచి వస్తు సామగ్రి సహాయాన్ని, నైతికసహాయాన్ని (భారతదేశం కోరి మర్మజాలో) పూర్తిగా సంపాదించడానికి అయూబ్ ఆలోచన. గతంలో పాకిస్తాన్‌లో తనకు గల పలుకుబడిని తిరిగి సంపాదించుకోవడం జాన్సన్ ఆలోచన. అయితే కొద్దిరోజుల తరవాత భారత ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకోవలసి వుండడం చేత జాన్సన్ పని కొంతమేర ఇరకాటంలో పడింది.

ఇండియా, పాకిస్తాన్‌లో దేనికి నెన్నికలగకుండా రెండుదేశాలమధ్య వ్యవహరించగలగడ ఎలా అయినా చిక్కులతో కూడిన పని. అమెరికా విధానానికి మూతన రూపాలు దిద్దడంకోసం జాన్సన్ చేసిన కృషి కొంత వరకు బాగానే నడిచినట్లు వార్తలువస్తున్నాయి. అమెరికా నుంచి అయూబ్ వట్టి చేతులతో వచ్చేడన్నది పొరపాటు. అయితే అమెరికా ఇస్తానన్న ఆయుధ, ఆర్థిక సహాయం ఎంత అన్నది తేలలేదనుకోండి. అమెరికా పెత్తనం ఎప్పుడు పాయం ఇవ్వాలంటే కొన్ని షరతులు పెట్టింది. అయితే ఆ షరతులు ఏ వన్నది, కేవలం పూహాగానాలుగానే వున్నాయి.

భారత పాకిస్తాన్ సంబంధాలు దక్కుండానే ఈ షరతులలో ఒకటయి వుంటుంది. అయితే అమెరికామైత్రి మొగ్గవలసిన పద్ధతిలోనే ఎత్తవలసిన పాకిస్తాన్ యుద్ధ పరికరాలూ, విద్యావిధానాలు ఆర్థిక వ్యవస్థలూ నరిమైన స్థితిలో పెట్టడంకోసం సహాయం ఇవ్వడం జరుగుతుంది, అందే దైనాలోసంబంధాలు తగ్గించుకోవడం ఒక్కటే కాదు. రష్యాతో కూడ అంతంతగానే వుండేటే అది సాధ్యపడుతుంది. అదే విధముగా శ్రీ శాస్త్రికి ఆహ్వానం ఇవ్వడంతో హడావిడిలు జరుగుతున్నాయి. అమెరికా ప్రభుత్వం ఆలోచనాపరులే న్యూఢిల్లీకి అందచేసారని తెలుస్తుంది. శ్రీ ఎస్. కె. పాటిల్, ఎ. కె. సేన్ మొదలయిన వారిద్వారా ఆ అభిప్రాయాలు తెలుసుకోగలిగాయి.

వెనుకటివలె విరిచి అమెరికా తాష్కెంటి సమావేశానికి చేస్తున్న సద్దుబాట్లు ఆశలూ, నిరాశలూనాడ కలిగిస్తూంటేనే ఇవుకే చేతులు మెలితిప్పడం. రాజకీయ వాతావరణాలు తాష్కెంటులో సమరాసుమనిలా తాష్కెంటులో సమరాసుగా వ్యవహరించేటట్లు ఎత్తింది. అయితే సోవియటులు కాదు. అమెరికా అడవేరేదేనే ఏ సహాయమన్నా ఇస్తానంటేటట్లయితే తాష్కెంటు చర్చలు విజయవంతం అవుతాయి. పెద్ద సమస్యే.

బర్మాలో భారత ప్రధాని కార్యక్రమం

రంగూన్, డిసెంబరు 19

బర్మా పర్యటనమీద అధ్యక్షుడు జనరల్ నెవిన్‌తో భారత ప్రధాని శాస్త్రి మూడు సమావేశాలు జరపనున్నట్లు నేడిక్కడ అధికవర్గాలవారు తెలియజేశారు. రేపటినుండి మూడు రోజులపాటు శాస్త్రిబర్మాలో పర్యటనజరుపుతారు.

ఉభయదేశాలకు సంబంధించిన సమస్యలపైన శాస్త్రి ఎంతో ఆలోచించారని భారత వర్గాలు తెలియజేస్తున్నాయి.

గత ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జనరల్ నెవిన్‌తో శాస్త్రి జరిపిన సంప్రతింపుల తరువాయి తిరిగి యిక్కడ సమావేశంతో చర్చిస్తారని తెలియజేస్తున్నారు.

నెవిన్‌తో వ్యక్తిగత సంబంధాలను, స్నేహాన్ని మరింత పటిష్టపరచం చేసుకోవాలని శాస్త్రి పట్టుదలగా వున్నారని కూడా ఆ వర్గాలవారు తెలియజేస్తున్నారు.

రేపు కలకత్తానుండి బర్మా వెళ్ళగానే వెంటనే శాస్త్రి నెవిన్‌ను కలుసుకుంటారు. తర్వాత బర్మా నాయకుడు శాస్త్రికి విందు యిస్తారు. వెంటనే విందుకూడా చేస్తారు.

మంగళవారం నెవిన్ శాస్త్రితో సంప్రతింపులు జరుపుతారు. అదేరోజున బర్మాలోని భారతశాఖీయులు యిచ్చే తేనీటి విందుకు, బర్మా లో భారత రాయబారి అమ్బాసిడర్‌కటారీ యిచ్చే అభ్యాసానికి హాజరవుతారు. బుధవారంనాడు శాస్త్రి స్వేడాగన్ పెగోడా (బౌద్ధదేవాలయం)ను సందర్శించిన తర్వాత, నెవిన్‌తో సంభాషణలు జరుపుతారు. బుధవారం సాయంత్రం నెవిన్‌కు శ్రీ శాస్త్రి విందు చేస్తారు.

ప్రధానితోపాటు వెళ్ళే 20 మంది ప్రతినిధులతోను విదేశ వ్యవహారాల మంత్రి స్వరణ్‌సింగ్ కూడా వుంటారు.

26 న శాస్త్రి భిలాయ్ సందర్శన

న్యూఢిల్లీ, డిసెంబరు 20

తాష్కెంట్ సమావేశానికి సోవియట్ ప్రయాణం కావటానికి ముందు ప్రధాని శాస్త్రి భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని సందర్శిస్తారని తెలుస్తోంది.

బహుశా డిశంబరు 26 వ తేదీన అయన భిలాయ్ వెళతారని భావిస్తున్నారు. ప్రధాన మంత్రిగా శ్రీ శాస్త్రి సోవియట్ సహకారంతో నెలకొన్న ఈ ఫ్యాక్టరీని సందర్శించడం ఇదే ప్రథమం.

విల్సన్ స్వదేశాగమనం
కెనడా ప్రధానితో చర్చలు ముగించుకొని

అట్టావా, డిసెంబరు 20

అమెరికా అధ్యక్షుడు జాన్సన్, కెనడా ప్రధాని పియర్‌సన్‌తో సంప్రతింపులు ముగించుకొని బ్రిటిష్ ప్రధాని విల్సన్ గతరాత్రి లండన్ చేరుకున్నారు.

కెనడా ప్రధానితో చర్చలకోసం విల్సన్ అట్టావాలో ఆగుగంటలు వున్నారు.

అమెరికా సమస్యలపై కెనడా ప్రధానితో చర్చలు జరిపారు. దాదాపుకు ఇరువురి మధ్య ఏకాభిప్రాయం కుదిరిందని సంభావనల అనంతరం విల్సన్ పత్రికల వారితో అన్నారు.

రొడీషియా సమస్య; వాష్కాలికి, వైద్యుల ప్రయోగం అవసరం లేదని అన్నారు.

కామన్‌వెల్త్ ఈ సమస్యను పరిష్కరించగలదని అయితే తొందరపాటు లేకుండా మెల్లగా వ్యవహరించటం అవసరమన్నారు.

రాజస్థాన్ ఇరిగేషన్ ఉపమంత్రి మృతి

వెల్లూరు, డిసెంబరు 19

వెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భవానీశంకర్ సంధ్యానాటి పాయంత్రం మరణించారు.

ఈ విషయం రాజస్థాన్ ముఖ్యమంత్రికి తెలియజేయబడింది.

కలప వేలము ప్రకటన

ఇందుమూలంగా సమస్తజనులకు మరియు సహకారులకు తెలియజేయునది ఏమనగా ఆటవీ శాఖద్వారా కొట్టబడిన మేజరకము చేకు మరియు ఇతర జాతుల కలప ఈ దిగువ తెలుపబడిన ప్రదేశాలవద్ద డిపోలో బహిరంగముగా వేలము వేయబడును.

డిపోపేరు - వరంగల్.
వేలముతేదీ - 31.12.65.
సమయము - 10-A.m.
పనపుడగునది - 1415cu(5000cft)

వేలము నిబంధనలు

1. హామీ ముందు ప్రతిలాటుకు 100 రూ. డిపాజిటు కట్టవలయును.
2. హామీ అయిన తరువాత డి. $\frac{1}{4}$ డబ్బు కట్టవలయును. మిగిలిన డబ్బు ఒక నెలలో కట్టవలయును. నిర్ణయించిన కాలములో కట్టనిచో లాటులను మరల హరాజు చేయబడును. వేలము నిబంధన నం. 7 ప్రకారము ఏమి నష్టము జరిగిన మీరే బాధ్యులు.
3. హరాజు పూర్తి అయిన రెండవ నెల్లోపల్ సాల్వెన్సీ 33$\frac{1}{3}$% కట్టవలయును.
4. హరాజు తేదీనుండి మూడు నెలలోపల లాటులను తీసుకొని పోవలయును.
5. సాల్వెన్సి సర్టిఫికెటు, సేల్స్‌టాక్సు సర్టిఫికెటు మరియు ఇన్‌కంటాక్సు సర్టిఫికెటు తప్పనిసరి
6. ఆఫీసు పనిచేయుకాలము 10 A.M నుండి 5 P.M లోపల లాటులను డెలివరీ చేయబడును.
7. పై నిర్ణయించిన కాలములో లాటులను తీసుకపోనని యెడల 10% C. F. T. కు. 10 లు కిరాయి ఒక నెలలో కట్టవలయును. ఇకపుడ చెల్లించనిచో ఒక సంవత్సరమునకు 0$\frac{1}{4}$% వడ్డీనూ రెండు నెలల లోపున కట్టవలయును. ఈ మూడు నెలల లోపలైన కట్టనిచో ఆ లాటులను మరల హరాజు చేయబడును. ఏమి నష్టము జరిగినా మీరే బాధ్యులు.
8. ఇతర వివరములు హరాజు సమయంలో తెలుపబడును.

జిల్లా అటవీశాఖ అధికారి
వరంగల్

క్రిస్టమస్ పండుగకు

మీ కుటుంబీయులందరికీ కొన్న.
బిన్నీ వస్త్రములు

హనావా, ఆర్టిలిన్ కోటింగ్‌లు
మారల్‌బరో, వర్సిటీ సూటింగ్‌లు
ప్యూర్ సిల్కు షర్టింగులు
జార్జెట్, సాఫ్ట్ సిల్కు చీరలు
సిల్కుదోవతులు, ఉత్తరీయములు
టస్సార్, డ్రిల్లు పాప్లిన్‌గడి షర్టింగులు
బింటెక్స్ చేనేత చీరెలు
బింటెక్స్ దుప్పట్లు, షర్టింగులు
బిన్నీకంపెనీవారిచే నిర్ణయించబడిన ధరలకు లభించుచోటు

లక్ష్మీ జనరల్ స్టోర్సు, జాంబజారు రోడ్డు
మరియు
M/s శిష్టా లక్ష్మీపతిశాస్త్రి, కాంగ్రెసు ఆఫీసురోడ్డు
గవర్నరుపేట.... విజయవాడ-2.

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అతి తప్పక నయమగును
ప్రాప్తిస్థానము: కూంగిలరీ మార్కెట్, విజయవాడ

నోటిఫికేషన్

డిపార్టుమెంటు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు
ఆంధ్ర ప్రదేశ్

వ.నెం	యూనిట్ పేరు	కనీస విద్యార్హతలు	శిక్షణా కాలము	నీట సంఖ్య	నెలవారీ స్టయిపండ్
1.	జిల్లా లెవిల్ ట్రైనింగ్ సెంటరు గూడూరు	దిగువ దాపలో చదవనూ, వ్రాయనూ తెలిసి వుండాలి	11 మాస	15	రు. 60 లు
	పైంటింగ్ గ్లాస్ అనరేటెడ్‌లో శిక్షణ	తెలుగు లేదా ఉర్దూ లేదా ఇంగ్లీషు	ముగు		

ఇతర అర్హతలు:

1. అభ్యర్థులు 17.25 సంవత్సరముల మధ్య వయసు గలవారై మంచి శరీర దారుఢ్యము కల్గివుండాలి.
2. గ్రామ చేతి వృత్తి కుటుంబములోని వారై రూరల్ ఏరియాలోనుండి వచ్చినవారై యుండాలి.
3. V స్టాండర్డు పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును.

దిగువ వివరములతోకూడిన దరఖాస్తు ఫారములు అసిస్టెంటు డైరెక్టరు (ట్రైనింగ్) ఇన్‌చార్జి, డిస్ట్రిక్ట్ లెవిల్ ట్రైనింగ్ సెంటరు, గూడూరువారికి 25.12.65 లోపు చేరునట్లు అభ్యర్థులనుండి కోరబడుచున్నవి.

దరఖాస్తు ఫారము

1. అభ్యర్థి పేరు
2. పూర్తి చిరునామా
3. తండ్రి/గార్డియన్ వృత్తి మరియు శాశ్వత చిరునామా
4. వయస్సు
5. సాధారణ విద్యార్హతలు
6. వృత్తిలో పూర్వపు అనుభవము

అభ్యర్థి సంతకం

నోటు: తక్షణా కేంద్రమునకు హాస్టలు వసతి ఏర్పాటుచేయబడియున్నది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
పశువర్ధక శాఖ

నెం. 2 **టెండరు నోటీసు** తే. 18.12.65

ఈ క్రింద పునరుల్లేఖించబడిన పశు ఆహార పదార్థములు జనవరి మొదటి నుండి 1966 వరకు సరఫరా చేయబడునాను సీలువేసిన టెండర్లు ప్రాజెక్టు ఆఫీసరు, పశు మిశ్రమ ఆహార కర్మాగారము, బుద్ధవరం, గన్నవరం తాలూకా కృష్ణాజిల్లాగారికి కోరబడుచున్నది.

వివరములు	శేజ కనకపిండి (టన్నులలో) G. N. Cake	బ్రౌన్ నువ్వుల పిండి (టన్నులలో) C. S. Cake	తవుడు లేక గోధుమ పొట్టు (టన్నులలో) Rice bran or Wheat bran	ఖనిజ మిశ్రమము (టన్నులలో) Mineral Mixture	ఉప్పు (టన్నులలో) Salt
	1	2	3	4	5
1. పరిమాణము (సుమారు)	150	110	125	7	7
2. అందవా చేయుటకిన ధర (సుమారు) మూడేండ్లలో	75,000/-	55,000/-	35,000/-	7,000/-	1,000/-
3. సరఫరా చేయవలసిన కాలపరిమితి	31.3.'66 లోపున				
4. టెండరు ఫారము ఖరీదు (ప్రతి ఫారమునకు)	రు. 5.10				
5. ధరావతు సొమ్ము	1,500/-	1,000/-	1,000/-	500/-	100/-
6. టెండరు ఫారము చేరవలసిన చివరి తేది మరియు వేళ	30.12.'65 తేది సాయంత్రం 3 గం॥ లోపున				
7. టెండరు ఫారములు తెరవబడు తేది మరియు వేళ	30.12.'65 తేది సాయంత్రం 4 గం॥ లకు				

ఉపహరించబడిన ధరలోనే, రవాణా ఖర్చులు కలిసి వుండవలెను. పై ఆహార పదార్థములు కర్మాగార స్థలమువద్దకు చేర్చవలెను. టెండరు ఫారములు ఒకరికి మరియొకరికి చెల్లనేరవు. ఇతర వివరములు మరియు టెండరు ఫారములు ప్రాజెక్టు ఆఫీసరుగారి ఆఫీసునందు అన్ని పనిదినములలో ఉదకుం గం॥ 10-31 లు. మొదలు సాయంత్రం గం॥ 5.00 ల లోపున పొందవచ్చును.

ఏ కారణము తెలియజేయకనే, టెండరును అమోదించుటకైనను, తిరస్కరించుటకైనను ప్రాజెక్టు ఆఫీసరుగారు సర్వహక్కులు కలిగియున్నారు.

(సం) సి. హనుమంతరావు,
ప్రాజెక్టు ఆఫీసరు,
పశు ఆహార మిశ్రమ కర్మాగారము, బుద్ధవరం.

తాష్కెంట్ సభపట్ల మన వైఖరి
స్వరణ్‌సింగ్ వివరణ

పాట్నా, డిసెంబరు 19

తాష్కెంటు సమావేశంలో జరిగే సంప్రతింపులలో ఎదో కొంత సాధించాలనే ఉద్దేశంతోనే క్రియాశీల దృక్పథంతో భారతదేశం పాల్గొంటూందని కేంద్ర విదేశాంగ వ్యవహారాలశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేటి పాయంత్రం యిక్కడ చెప్పారు.

పాకిస్తాన్ తన దురాక్రమణ వాంఛలను వ్యక్తపరిచాలని మాత్రమే మనం చెబుతామని, తాష్కెంటు సమావేశంవల్ల మనం క్రియాశీల దృక్పథం అవలంబిస్తున్నామని, సంప్రతింపులను భగ్నం చేయడం మన ఉద్దేశం కాదని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ స్వరణ్‌సింగ్ చెప్పారు.

మూడు వారాలపాటు భారతదేశం సందర్శించిన వేసార్‌రాజు, ఆయనభార్య రేపు బాట్యుందూ వెళ్ళిపోనున్నందున వారికి వీడ్కోలు యిచ్చేందుకు స్వరణ్‌సింగ్ నేటి ఉదయం ఢిల్లీనుండి విమానంలో యిక్కడికి వచ్చారు.

రేపు రంగూన్ సందర్శనకు వెళ్ళనున్న ప్రధాని శాస్త్రిని కలుసు కోడానికి యిక్కడినుండి రైలులో స్వరణ్‌సింగ్ కలకత్తా వెళ్ళారు.

భారత, పాకిస్తాన్ మధ్య శాంతియుత సంబంధాలను తిరిగి నెలకొల్పడం ఉభయ దేశాలకు లాభకరమైన విషయమని జ్ఞానం పొందుకోవాలనీ, తాష్కెంటు సంప్రతింపులద్వారా సాధించడానికే ప్రయత్నిస్తున్నామనీ చెప్పారు. శాంతి పునరుద్ధరించడ జరగకపోతే, ఉభయ దేశాల మధ్య సంబంధాలు అభివృద్ధి చెందడానికి అది అడ్డంకి కాగలదని చెప్పారు.

శాస్త్రి రంగూన్ సందర్శన కేవలం సుహృద్భావ పర్యటన మాత్రమేనని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

మనం అమెరికా గోధుమ దిగుమతులను గూర్చి బాధపడబోనని, మనం స్వయం పోషకత్వాన్ని పాటించడమే ఉత్తమమైన మార్గమనీ భారతదేశానికి గోధుమ సహాయ విషయంలో అమెరికా దృక్పథం ఏమిటన్న ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రొడీషియా సమస్యపై ఆఫ్రికా రాజ్యాల అధినేతల సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయటానికి ఇథియోపియా, కీన్యా ఉగాండా దేశాలు సన్నద్ధమైనాయి.

కార్మిక సంఘాల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 20

కార్మిక సంఘాల ప్రతినిధులు రేపు సమావేశమై ఇటీవల ప్రకటించిన ధరల పెరుగుదల సమస్యను చర్చించనున్నారు.

ఈ సమావేశానికి ఆహ్వానించిన సంఘాలు: ఐ. ఎన్. టి. యు. సి., ఎ. ఐ. టి. యు. సి., హెచ్. ఎం. ఎస్., యు. టి. యు. సి., ఎ. ఐ. యు. టి. యు. సి., ఎ. ఐ. సి. టి. యు., ఎ. ఐ. టి. యు. సి. (లెనిన్ సరణి), ఎ. ఐ. సి. సి. టి. యు. (సోషలిస్టు), ఎ. ఐ. సి. సి. టి. యు. (ఎస్. ఎస్. పి.), ఎ. ఐ. సి. సి. టి. యు. (ఎస్. ఎస్. పి. - ఎ. ఎ. ఎ.